సూర్య
www.suryaa.com
రంగారెడ్డి - వికారాబాద్ మేడ్చల్
సోమవారం 13 మే 2024
పేజీలు : 8


## నేడు కొడంగల్‌లో ఓటు హక్కు వినియోగించుకోనున్న సీఎం



ఎనుముల రేవంత్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి

కొడంగల్, మేజర్ న్యూస్ (మే 12):

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సోమవారం కొడంగల్‌లో ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఆదివారం రాత్రి కొడంగల్‌లోని తన నివాసానికి చేరుకొని సోమవారం ఉదయం కొడంగల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును సీఎం వినియోగించుకోనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అధికారులు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

# నేడు హాలిడే కాదు...పోల్ డే...

# నేడే పోలింగ్

- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 6 : 00 గంటల వరకు పోలింగ్
- భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన అధికారులు
- తాండూరు సెగ్మెంట్‌లో ఎన్నికల విధులకు 40 మంది డుమ్మా






వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మే12):చేవెళ్ల పార్లమెంట్ స్థానానికి నేడు జరుగనున్న లోక్ సభ సాధారణ ఎన్నికలకు జిల్లా అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది.ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం నిష్పక్షపాతంగా,స్వేచ్ఛగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైనట్లు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా అధికారులు తెలిపారు.నేడు ఉదయం 7:00 గంటల నుంచి సాయత్రం 6:00 గంటలకు వర కు పోలింగ్ జరుగనుంది.జిల్లాలోని వికారాబాద్, పరిగి,కొడంగల్,తాండూర్ నియోజకవర్గాల్లో ఆదివారం రూట్ల వారిగా ఎన్నికల సామాగ్రిని సంబంధిత అధికారులకు అందజేశారు.వికారాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్ సామాగ్రిని పట్టణంలోని మేరీ నాట్ పాఠశాల నుంచి పంపిణీ చేశారు.వికారాబాద్‌లో పోలింగ్ సామాగ్రి పంపిణీ కార్యక్రమం ఏఆర్ఓ రాహుల్ శర్మ ఆధ్వర్యంలో జరిగింది. మిగతా 3లో

## సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కౌన్సిలర్ పత్తి ప్రవీణ్‌కుమార్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 12) : కాంగ్రెస్ పార్టీ సారథ్యంలో పని చేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందని నార్సింగి మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ పత్తి ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం పీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి, తెలంగాణ డైరీ డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పత్తి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో పార్టీ మారడం జరిగిందన్నారు. స్వేచ్ఛతో పాటు అభివృద్ధి కూడా సాధ్యమవుతుందని భావించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జీ.విజయబాబు, మైలారం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గండిపేట్ మండల అధ్యక్షులు క్యాతం అశోక్‌యాదవ్, దుద్దు కిరణ్, గండిపేట్ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని కావడం ఖాయం

**బిజెపి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి**



కందుకూరు, మేజర్ న్యూస్ (మే 12) కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడడం సత్యమని మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావడం ఖాయమని రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి తెలిపారు. ఆదివారం కందుకూరు మండల కేంద్రం బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర నాయకులు బస్వ పాపయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, అధ్యక్షుడు అశోక్ గౌడ్, జహేర్ నాయక్, గంగుల వెంకటరెడ్డిల తో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దేశంలో సుస్థిర, అవినీతిరహిత పాలన మోది తో సాధ్యమని ప్రజలు విశ్వసించారని లోక్ సభ ఎన్నికల్లో బిజెపి పార్టీకి పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారు. చేవెళ్ల పార్లమెంటులో కొండా విశ్వేశ్వర్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయమని నరసింహారెడ్డి పేర్కొన్నారు.

## బస్సులు లేక ప్రయాణికుల ఇబ్బందులు





చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 12) : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఓట్లు వేసేందుకు పల్లెలకు భారీగా ప్రజలు తరలివస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి వస్తున్న ప్రయాణికుల రద్దీతో ఆర్టీసీ బస్సులు, బస్టాండ్‌లు కిటకిటాలాడుతున్నాయి. ఎన్నికల అధికారులు ఆర్టీసీ బస్సులను ఎన్నికల విధులకు పంపండంతో బస్సుల సంఖ్య చాలా వరకు తగ్గింది. దీంతో ఆదివారం చేవెళ్ల ఆర్టీసీ బస్టాండ్ దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులతో కిక్కిరిసింది. అయితే బతుకు దెరువు కోసం హైదరాబాద్ వలస వెళ్లిన ప్రజలు ఓటు వేసేందుకు తమ గ్రామాల్లోకి వెళ్లేందుకు రావడంతో సరిపడా బస్సులు లేకపోవడంతో నానా ఇబ్బందులు పడ్డారు. చాలా మంది హైదరాబాద్ నుంచి ప్రజలు వికారాబాద్ జిల్లాలోని కొడంగల్, పరిగి, తాండూర్, వికారాబాద్ ప్రాంతాలకు వెళ్లేందుకు గాను హైదరాబాద్ నుంచి చేవెళ్ల వరకు మెట్రో బస్సుల్లో చేరుకున్నారు. ఇక్కడ నుంచి వికారాబాద్ జిల్లా మీదుగా వెళ్లే బస్సులు సరిపడా లేకపోవడంతో ప్రజలు గంటల తరబడి ఆర్టీసీ బస్సుల కోసం ఎదరు చూశారు. బస్సులు సకాలంలో రాకపోవడంతో చాలా మంది ప్రజలు రోడ్డు మీదకు వచ్చి ప్రైవేట్ వాహనాల్లో అధిక డబ్బులు చెల్లించి వెళ్లారు. చిన్నపిల్లలతో వచ్చిన మహిళలు చాలా ఇబ్బందులకు గురి అయ్యారు. కాగా ప్రయాణికుల డిమాండ్‌తో ఆటోలు, జీపులు ప్రజల నుంచి రెట్టింపు చార్జీలు వసూళ్లు చేశారని పలువురు వాపోయారు.

# బ్లమ్ ఇండియా తన మొట్టమొదటి స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ప్రారంభం

**తెలంగాణలో బ్లమ్ విస్తరణ మోడ్‌లో ఉంది మరియు ప్రతి జిల్లాలో ఒక్కో కేంద్రాన్ని ప్రారంభించాలని భావిస్తోంది**

**త్వరలో హైదరాబాద్‌లో మరో ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించేందుకు ప్లాన్ చేస్తున్నారు**



తెలంగాణలో బ్లమ్ విస్తరణ మోడ్‌లో ఉంది మరియు ప్రతి జిల్లాలో ఒక్కో కేంద్రాన్ని ప్రారంభించాలని భావిస్తోంది. త్వరలో హైదరాబాద్‌లో మరో ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించేందుకు ప్లాన్ చేస్తున్నారు ఒకసారి కొనుగోలు చేసిన వంటగది దాదావు 20 సంవత్సరాల పాటు ఉంటుంది. కాబట్టి కొనుగోలు చేసిన కొత్త వంటగది ప్రస్తుత అవసరాలు మరియు భవిష్యత్తు అవసరాలను తీర్చాలి. భవిష్యత్ అవసరాలను అంచనా వేయడానికి వయస్సు అనుకరణ సూట్ అయిన ని ఉపయోగిస్తుంది. భవిష్యత్ అవసరాలను అంచనా వేయడానికి వయస్సు సూట్ సహాయపడుతుంది : నదీమ్ పట్నీ, ్రాకార్పెంటర్ పై ఆధారపడి మార్కెట్ నుండి, భారతీయ మార్కెట్ మాడ్యులర్ ఫర్నిచర్ వైపు వేగంగా కదులుతోందిభారతదేశంలో ఫర్నీచర్ సొల్యూషన్స్ సెగ్మెంట్‌లో అనుభవపూర్వక కేంద్రాలు పెరుగుతున్నాయి హైదరాబాద్, మే 11, 2024....వినూత్న కిచెన్ మరియు ఫర్నీచర్ ఫిట్టింగ్‌లలో గ్లోబల్ లీడర్ అయిన హైదరాబాద్‌లో గచ్చిబౌలిలో తన మొదటి అనుభవ కేంద్రాన్ని ప్రారంభించింది. కొత్త అనుభవ కేంద్రాన్ని ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నదీమ్ పట్నీ మరియు ఇండియా సేల్స్ డైరెక్టర్ శ్రీ సమీర్ వైంగాంకర్, స్పేస్ ఇంటీరియర్ డైరెక్టర్ శ్రీ శేఖర్ రాజు తో కలిసి శుక్రవారం రాత్ర ఒక కార్యక్రమంలో ప్రారంభించారు. కొత్త అనుభవ కేంద్రం యొక్క సిగ్నేచర్ ప్రొడక్ట్ కేటగిరీల విస్తృాఎత శ్రేణిని కలిగి ఉంది, ఇందులో అధునాతన డ్రాయర్ సిస్టమ్‌లు, హింగ్‌లు, లిఫ్ట్ సిస్టమ్‌లు మరియు అతుకులు లేని చలన సాంకేతికతలు ఉన్నాయి. ఈ కేటగిరీలలో, సందర్శకులు యొక్క ప్రసిద్ధ ఉత్పత్తులైన , , మరియు ్రా వంటి వాటిని అన్వేషించవచ్చు, తద్వారా కేంద్రంలో నావిగేట్ చేస్తున్నప్పుడు ఈ అద్భుతమైన పరిష్కారాలను ప్రత్యక్షంగా చూసేందుకు వీలు కల్పిస్తుంది. తన కస్టమర్‌లకు వాణిజ్యం, ఫర్నిచర్ పరిశ్రమ, ఇంటీరియర్ డిజైన్ విభాగంలో మరియు సృాఎజనాత్మక ఫర్నిచర్ ఆలోచనలకు జీవం పోయడానికి ఆసక్తిగా ఉన్న వినియోగదారులకు మేడ్ ఇన్ ఆస్ట్రియా ఫర్నిచర్ ఫిట్టింగ్‌లను అందిస్తుంది. ఫిట్టింగ్‌ల తయారీదారు అనేది ఆస్ట్రియాలో పాతుకుపోయిన కుటుంబ-యాజమాన్య సంస్థ, వారి ప్రపంచ ఖాతాదారులకు కస్టమర్-సెంట్రిక్ ఫర్నిచర్ హార్డ్‌వేర్ పరిష్కారాలను అందజేస్తుంది. ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నదీమ్ పట్నీ మాట్లాడుతూ, స్పేస్ ఇంటీరియర్స్ ఇండియా సహకారంతో హైదరాబాద్‌లో మా సరికొత్త అనుభవ కేంద్రాన్ని ఆవిష్కరించడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ ఆధునిక సదుపాయం యొక్క ప్రపంచ స్థాయి ఫర్నిచర్ ఫిట్టింగ్‌లకు నేరుగా యాక్సెస్‌ను అందిస్తుంది. రెండు దశాబ్దాలకు పైగా ఉంది. భారతదేశంలో ఉన్నందున, ఫర్నిచర్ పరిశ్రమకు సేవ చేయడంలో మేము ఆవిష్కరణ మరియు శ్రేష్ఠతకు కట్టుబడి ఉన్నాము అని ఆయన చెప్పారు. బ్లమ్ గురించి వివరాలను తెలియజేస్తూ, అనేది అధిక-నాణ్యత ఫర్నిచర్ ఫిట్టింగ్‌లలో ప్రత్యేకత కలిగిన ఆస్ట్రియన్ హార్డ్‌వేర్ తయారీదారు అని అన్నారు. దీని ప్రధాన ఉత్పత్తి వర్గాలలో ఫర్నిచర్ కోసం లిఫ్ట్, కీలు, పుల్ అవుట్ మరియు పాకెట్ డోర్ సిస్టమ్‌లు ఉన్నాయి. కంపెనీ 120 కంటే ఎక్కువ దేశాలలో ఫర్నిచర్ తయారీదారులు మరియు అధీకృాఎత డీలర్‌లకు పంపిణీ చేస్తుంది. మాకు భారతదేశం అంతటా 60 ఫ్రాంచైజీలు ఉన్నాయి. హైదరాబాద్‌లోనూ విస్తరిస్తున్నాం. హైదరాబాద్‌లో త్వరలో మరో ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ తమకు చాలా మంచి సంభావ్య మార్కెట్ అని నదీమ్ పట్నీ తెలిపారు. మనందరికీ తెలిసినట్లుగా భారతదేశం వడ్రంగి-కేంద్రీకృాఎత మార్కెట్. కానీ, కోవిడ్ ఆ దృాఎశ్యాన్ని మార్చేసింది. మార్కెట్ మాడ్యులర్ ఫర్నిచర్ వైపు కు వేగంగా మారింది. ్రా-19 తర్వాత, మాడ్యులర్ ఫర్నిచర్ మార్కెట్ క్రమంగా పెరుగుతోంది.

మన దేశంలో మాడ్యులర్ సెగ్మెంట్ పెరుగుతోంది. అనేది పరిష్కారం-కేంద్రీకృాఎతమైనది. వదులుగా ఉండే హార్డ్‌వేర్ నుండి, వారి ప్రాధాన్యతలు మాడ్యులర్ ఫర్నిచర్ వైపు మారుతున్నాయి. భారతదేశంలో మా రకమైన ఉత్పత్తుల మార్కెట్ పరిమాణం సుమారు రూ. 1000 కోట్లు మరియు దానిలో మూడింట ఒక వంతు వాటాను సంపాదించడం మా లక్ష్యం అని నదీమ్ పట్నీ చెప్పారు. స్పేస్ ఇంటీరియర్స్‌తో భాగస్వామ్యం హైదరాబాద్‌లోని కస్టమర్‌లకు దాని ప్రసిద్ధ ఉత్పత్తులను చేరువ చేస్తుంది, ఆధునిక నివాస స్థలాల కోసం సరికొత్త ఫంక్షనల్ మరియు ఎర్గోనామిక్ డిజైన్‌కు నేరుగా యాక్సెస్‌ను అందిస్తుంది. దక్షిణ భారతదేశం అంతటా తన ఉనికిని విస్తరించడం కొనసాగిస్తున్నందున, హైదరాబాద్‌లోని అనుభవ కేంద్రం ప్రారంభోత్సవం అత్యాధునిక ఫర్నిచర్ సొల్యూషన్‌లకు ప్రాప్యతను అందిస్తుంది. ప్రదర్శనలో ఉన్న ఎ ఏజ్ సిమ్యులేషన్ సూట్ గురించి నదీమ్ మాట్లాడారు. కొత్త వంటగది సాధారణంగా పెద్ద కొనుగోలు అని మరియు ఒకసారి ఇన్‌స్టాల్ చేస్తే, దానిని మార్చడం కష్టమని ఆయన అన్నారు. వంటశాలలు సగటున 20 సంవత్సరాలు ఉంటాయి. కాబట్టి మీ వంటగది మీ ప్రస్తుత అవసరాలు మరియు భవిష్యత్తు అవసరాలను తీర్చాలి. ఆ భవిష్యత్తు అవసరాలను అంచనా వేయడానికి, ఈ సూట్ సహాయపడుతుంది. రేపు మీ అవసరాలు ఏమిటో ఈ రోజే తెలుసుకోండి. ఇది మా పరిశోధన సాధనం అని ఆయన అన్నారు.

# సంత్‌శ్రీ అసారాంజీ బాపూ ఆశ్రమంలో ఘనంగా ముగిసిన వేసవి విద్యార్థి శిబిరం కార్యక్రమం





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః శంషాబాద్‌లోని సంత్‌శ్రీ ఆసారాంజీ బాపూ ఆశ్రమంలో ఈనెల 10వ తేదినుంచి 12వ తేదివరకు మూడు రోజుల విద్యార్థుల వేసవి శిక్షణ శిబిరం కార్యక్రమం ఆదివారం ఘనంగా ముగిసింది. ఈ వేసవి శిబిరంలో ప్రధానంగా విద్యార్థులకు యోగాసనాలు,ధ్యానం ,ప్రాణాయామం, బుద్ధి,జ్ఞాపక శక్తి వృద్ధి చెందుట,మోగిక్ ప్రయోగ్,దేశ భక్తి, తల్లిదండ్రుల,గురువులను గౌరవించడం,చదువులో మంచి మార్కులు సాధించాలంటే,విభిన్న క్రీడా ఆటల్లో రాణించేందుకు ఏవిధంగా వ్యవహరించాలో తగిన చిట్కాలు,వ్యాయమంను నేర్పించారు. మూడు రోజులపాటు నిర్వహించిన వేసవి ఉచిత శిక్షణ విభిరంలో 60మంది విద్యార్థులు పాల్గొన్నారని,శిక్షకులు విజయ్ పారిక్ తెలిపారు.

## మద్దాళి ఉషాగాయత్రికి యువకళావాహిని సత్కారం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః ప్రముఖ కూచిపూడి నాట్యగురు,హంస పురస్కార గ్రహీత డాక్టర్ మద్దాళి ఉషాగాయత్రికి కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా యువకళావాహిని సంస్థ ఆత్మీయంగా సత్కరించింది. ఈ కార్యక్రమం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగింది. సారిపల్లి కొండల రావు,డా.పాలకుర్తి మధుసూదన్‌రావు, డా.ఓలేటి పార్వతీశం, వడ్డేపల్లి కృష్ణ,డా.ఎస్పీభారతి, ఆర్.రాజ్యలక్ష్మి. ఈ సందర్భంగా ఉషాగాయత్రి శిష్యబృందం భజగోవిందం నృత్యాన్ని ప్రదర్శించారు. వాసవి,నీరజ,అనసూయ,లక్ష్మీవాత్సల్య,నూత్న అనన్య,లౌక్య, ర సజ్ఞ-ఈ నృత్యంలో పాల్గొన్నారు. యువకళావాహిని అధ్యక్షులు లంక లక్ష్మీనారాయణ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.

## వేద టిఫిన్ పార్క్‌ను ప్రారంభించిన ఎంఎల్ఏ బండారి లక్ష్మ రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్: నగరంలోని ఉప్పల్ బాగాయత్ ప్రాంతంలో వేద టిఫిన్ పార్క్ ను ప్రారంభించిన స్థానిక బిఆర్ఎస్ శాసనసభ్యులు బండారి లక్ష్మ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ బాగాయత్ ప్రాంతము ఇప్పుడు చాలా బాగా అభివృాఎద్ధి చెందిందని చాలా వెంచర్లు ఇక్కడ వెలువడ్డాయని మారుమూల ప్రాంతంగా ఉన్న ఈ ప్రాంతము బిఆర్ఎస్ వచ్చిన తర్వాతనే ఎంతో అభివృాఎద్ధి చెందిందని ఇక్కడ హోటల్ పెట్టడం వల్ల మంచి గిరాకీ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## చేవెళ్ళ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలుపు ఖాయం-పల్లా మాణిక్‌రావు



సిటీ బ్యూరో,వేంజర్ న్యూస్ః చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గంనుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి మెజారిటీతో మరోసారి విజయం సాధించడం ఖాయమని, నియోజకవర్గంలో ఆయన చేపట్టిన పలు అభివృద్ధి పనులే ఆయన మరోసారు ఘన విజయం సాధించేందుకు ఎంతో దోహదం పడుతుందని టి.పి.సి.సి. సీనియర్ నేత పల్లా మాణిక్‌రావు జోస్యం పలికారు. ఆదివారం నగరంలో మీడియాతో మాట్లాడుతూ చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో రంజిత్‌రెడ్డి స్థానిక ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, మరోసారి ఆయనకే పట్టంకడతామని పూర్తి భరోసాను ఇస్తున్నారని ఆయన తెలిపారు. బి.జె.పి.,బి.ఆర్.ఎస్. పార్టీలు ప్రజలను వంచించే పార్టీలని, ఈ పార్టీలపట్ల ప్రజల్లో ఆదరణ తగ్గిందని,అందుకే స్థానిక ప్రజలు కాంగ్రెస్ పార్టీవైపు మొగ్గుచూపుతున్నారని ఆయన చెప్పారు. రంజిత్‌రెడ్డి అధికంగా ప్రజలమధ్యే తిరిగే వ్యక్తిఅని, ఆయనకు పేద,మధ్య తరగతి వర్గాల సాధక బాధలు అన్ని తెలిసిన వ్యక్తిఅని, కష్టాలోఉన్న ప్రజలను ఆదుకునే ఆపద్భందువు రంజిత్‌రెడ్డిఅని, ఆయన అన్ని వర్గాల ప్రజల ఆదరణ పుష్కలంగా ఉందని, సోమవారం జరిగే లోక్‌సభ ఏన్నికల్లో చేవెళ్ళ పార్లమెంట్ నియోజవకవర్గం ప్రజలందరు కాంగ్రెస్ పార్టీ తరపున ఏన్నికల్లో పోటీ చేస్తున్న రంజిత్‌రెడ్డి గుర్తు హస్తం గుర్తుకే స్థానిక ప్రజలు తమ విలువైన ఓటును వేసి,కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టి, దేశంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చేందుకు తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. గత 10ఏళ్ళపాటు కేంద్రంలోని నరేంద్ర మోడి సర్కార్ దేశ ప్రజలను నమ్మేట ముంచిందని, నరేంద్ర మోడి గుజరాత్ కార్పొరేట్ బడా వ్యాపారస్థులకే అందలం ఏక్కించారే తప్పా,పేద,మధ్య తరగతి వర్గాల వ్యాపారులకుగాని, ప్రజలకుగాని ఏమాత్రం పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. ఈసారి కేంద్రంలో రాహుల్‌గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని ఆయన జోస్యం పలికారు.

# ఎన్నికల ఏర్పాట్లు పూర్తి...

- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు - వికారాబాద్ జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి సి.నారాయణ రెడ్డి






పరిగి మెజర్ న్యూస్ (మే 12): పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తయినట్లు ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు వికారాబాద్ జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి తెలిపారు. ఆదివారము పరిగి పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల-2 ఆవరణలోని పంపిణీ కేంద్రంలో ఈవీఎంలు, ఎన్నికల సామాగ్రిని పోలింగ్ సిబ్బందికి అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... పోలింగ్ కేంద్రాల్లో సిబ్బందికి, ఓటర్లకు సంబంధించి అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది వెళ్ళినప్పుడు అక్కడ సౌకర్యాలను చూసుకొని అక్కడ ఏవైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకు వచ్చి పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు సమకూర్చుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఇప్పటికీ విద్యుత్తు, త్రాగునీరు, వీల్ చైర్లు, టెంట్లు, ఫ్యాన్స్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించినట్లు ఆయన తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని పోలింగ్ సిబ్బందికి ఆహారంలో ఎక్కువగా ద్రవ పదార్థాలు ఉండేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎండలు తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ఎన్నికల సంఘం పోలింగ్ సమయాన్ని ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పొడిగించడం జరిగిందని ఆయన తెలిపారు. ఉష్ణోగ్రత తక్కువగా ఉన్న ఉదయం, సాయంత్రం సమయాల్లో ఓటింగ్ లో పాల్గొనాలని కలెక్టర్ సూచించారు. దివ్యంగా ఓటర్ల నిమిత్తం ప్రతి పోలింగ్ కేంద్రంలో వాహనాన్ని ఏర్పాటు చేసి, సిబ్బందితో వారిని పోలింగ్ కేంద్రానికి తీసుకొని వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. దివ్యాంగ, వయోవృద్ధుల ఓటర్ల నిమిత్తం పోలింగ్ కేంద్రాల్లో వీల్ చైర్లు, వాలంటరీలను కూడా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సంఘం తరపున అన్ని ఏర్పాట్లు చేశామని, ఓటర్లు అందరూ బాధ్యతగా తమ ఓటును వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు తలొగ్గకుండా తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. శనివారంతో ప్రచార ప్రక్రియ పూర్తి అయినందున నిశ్శబ్ద వ్యవధి ( సైలెంట్ పీరియడ్) లో ఎన్నికల్లో పోటీ చేస్తున్న రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎలాంటి ప్రచారాలు చేయకూడదని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయరాదని ఆయన సూచించారు. ఎన్నికల నిబంధనలను అతిక్రమించి ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆయన తెలిపారు. ఇప్పటికే ఓటర్లందరికి ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తయిందని, పార్టీలు కానీ, అభ్యర్థులు గాని స్లిప్పులు పంపిణీ చేయకూడదని, ఓటరుకు ఓటర్ స్లిప్పు రాని వారికి పోలింగ్ కేంద్రాల్లో ఓటరు సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసి తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. పరిగి నియోజకవర్గం లో 305 ప్రిసైడింగ్ అధికారులు, 305 అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, 610 ఓపిఓ లతో పాటు 27 మంది సెక్టోరల్ అధికారులు విధులు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు సెక్టోరల్ అధికారులు, పోలీస్ బందోబస్తు తో ఎన్నికల సామాగ్రిని తరలిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సామాగ్రిని పంపిణీలో భాగంగా 21,22,23,24 రూట్లలో ఎన్నికల సామాగ్రిని తరలిస్తున్న బస్సులకు జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఎన్నికల సామాగ్రి పంపిణీలో పరిగి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి వాసు చంద్ర, స్వీప్ నోడల్ అధికారిసత్తార్, డివైఎస్ఓ హనుమంతరావు,మండల తహసిల్దార్ ఆనంద్ రావు లు ఉన్నారు.






## చేవెళ్ల ప్రజలారా ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనండి

- చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి డా.గడ్డం రంజిత్ రెడ్డి
- నేడు మొయినాబాద్ ఎన్కేపల్లిలో ఓటు వేయనున్న రంజిత్ రెడ్డి, సీతారెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్(మే12):చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి,ఆయన సతీమణి గడ్డం సీతా రెడ్డి నేడు ఉదయం ఏడు గంటలకు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎన్కేపల్లి గ్రామంలో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు జీఆర్ఆర్ కార్యాలయం ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.ఎన్నికలంటే ప్రజాస్వామ్యం పండుగ అని ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఒక్కరు పాల్గొని ఈ దేశ ప్రజాస్వామ్యాన్ని బలపర్చాలని రంజిత్ రెడ్డి ప్రకటనలో పేర్కోన్నారు. రాజ్యాంగబద్ధంగా ఉన్న హక్కును వినియోగించుకొని ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో కీలకపాత్ర వహించాలని సూచించారు.ముఖ్యంగా యువత ఈ ఎన్నికల ప్రక్రియలో పాల్గొని దేశ భవిత నిర్మాణనిలో తమ వంతు పాత్రను పోషించాలని స్పష్టం చేశారు.

# నేడే పోలింగ్





**మొదటిపేజీ తరువాయి...** వికారాబాద్‌లో జరిగిన పోలింగ్ సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి పరిశీలించారు.పరిగి నియోజకవర్గానికి చెందిన పోలింగ్ సామాగ్రిని పరిగి పట్టణంలోని మిని స్టేడియం నుంచి ఎఆర్ఓ(వికారాబాద్ ఆర్డీఓ) వాసుచంద్ర ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.పరిగిలో పోలింగ్ సామాగ్రి పంపిణీని కలెక్టర్ నారాయణ రెడ్డి పరిశీలించారు.కొడంగల్ నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్ సామాగ్రిని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఎఆర్ఓ లింగ్యానాయక్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.తాండూరు నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్ సామాగ్రిని పట్టణంలోని సెయింట్ మార్క్స్ హై స్కూల్ నుంచి ఎఆర్ఓ(తాండూరు ఆర్డీఓ) శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ పంపిణీ కార్యక్రమాన్ని అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హరతి దగ్గరుండి పర్యవేక్షించారు.అదే విధంగా తాండూరు నియోజకవర్గంలోని పోలింగ్ విధులు నిర్వహించేందుకు 40 మంది సిబ్బంది గైర్హజరు కాగా వారి లిస్టును ఎఆర్ఓ శ్రీనివాస రావు కలెక్టర్ నారాయణ రెడ్డి నివేదికను పంపారు.వారిని త్వరలో సస్పెండ్ చేసే అవకాశలు కనిఫిస్తున్నాయి. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో సమస్యత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించిన కేంద్రాల్లో గట్టి బందోబస్తుతో పాటు పారదర్శకంగా పోలింగ్ నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.జిల్లాలో 1133 పోలింగ్ కేంద్రాల్లో 9,83,740 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.అందులో 4,85,748 మంది పురుష ఓటర్లు,4,97,957 మంది మహిళ ఓటర్లు,35 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు.జిల్లాలోని తాండూరు,వికారాబాద్,పరిగి నియోజకవర్గాలకు సంబంధించిన ఓటర్లు తమ ఓటును చే వెళ్ల పార్లమెంట్ స్థానానికి వేయనున్నారు.కొడంగల్ నియోజకవర్గానికి చెందిన ఓటర్లు తమ ఓటు మహబుబ్‌నగర్ పార్లమెంట్ స్థానానికి వేయనున్నారు.ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## నేడు జిల్లాలోని కార్మికులకు వేతనంతో సెలవు

- కార్మికులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి
- కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎస్.శ్రీనివాస రావు



వికారాబాద్,మేజర్న్యూస్(మే12):నేడు సార్వత్రిక ఎన్నిక జరుగుతున్నందున వికారాబాద్ జిల్లాలో పనిచేస్తున్న కార్మికులందరికి వేతనంతో కూడిన సెలవును మంజూరు చేస్తున్నట్లు కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎస్. శ్రీనివాస రావు తెలిపారు.కావున జిల్లా లోని కార్మికులందరూ ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును వినియో గించు కోవాల న్నారు.సెలవును ఉల్లఘించిన దుకాణాలు,సంస్థలు,ప్యాక్టరీలల యాజమాన్యలపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.కార్మికులకు సెలవు ఇవ్వకుంటే కార్మిక శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 9492555290 కు సంప్రదించాలని ఆయన కోరారు.

## మతిస్థిమితం లేని వివాహిత అదృశ్యం



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 12): మతిస్థిమితం లేని వివాహిత అదృశ్యమైన సంఘటన చౌడపూర్ మండల కేంద్రం లోని చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... చౌడ పూర్ మండల కేంద్రానికి చెందిన రేణుకను కర్ణాటకలో ఉంటున్న విజయ్ కి ఇచ్చి వివాహం చేశారు. కాగా కొన్ని సంవత్సరాల క్రితం యాక్సిడెంట్ లో రేణుక మతిస్థిమితం కోల్పోయింది. ఏప్రిల్ 25న జడ్చర్లలో వివాహానికి భర్తతో కలిసి వెళ్లారు. అప్పటినుంచి కనిపించడం లేదని భర్త విజయ్ తెలిపారు. ఎవరికైనా కనిపిస్తే 9844618499, 9611125079ఈ నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

# పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కు సర్వం సిద్ధం





ఆమనగల్లు మేజర్ న్యూస్ (మే 12 ) పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌కు ఆమనగల్లు మండలంలో అధికారులు సర్వం సిద్ధం చేశారు. మండల పరిధిలోని పోలింగ్ స్టేషన్ లకు సంభందించిన మెటిరియల్ ను ఆదివారం ఆమనగల్లు ఎంపీడీవో కార్యాలయం లో పోలింగ్ సిబ్బందికి పంపిణీ చేశారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట బందో బస్తు ఏర్పాటు చేసినట్లు ఆమనగల్లు సిఐ ప్రమోద్ కుమార్, ఎస్సై బలరాం లు తెలిపారు.

## ప్రతి ఒక్కరు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలి

**- సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి**



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 12) ప్రతి ఒక్కరూ నిర్భయంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి కోరారు. ఆదివారం రాత్ర ఆయన ఆమనగల్లు లో పోలింగ్ కేంద్రాన్నిఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందికి పోలింగ్ అధికారులు సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో ఎన్నికల నిర్వహణకు 9,000 మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నట్లు, 90 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ప్రత్యేక భద్రత ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రతి కేంద్రాన్ని సాంకేతిక పరిజ్ఞానంతో బందోబస్తు పర్యవేక్షిస్తున్నామని, కేంద్రాలను తనఖీ చేసేందుకు మొబైల్ టీమ్ లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాలలో శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి, అదనవు డీసీపీలు రామ్ కుమార్, శ్రీనివాస్, షాద్నగర్ ఏసిపి రంగస్వామి, సిఐ లు ప్రమోద్ కుమార్, శివప్రసాద్, ఎస్సై బలరాం పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం



కందుకూరు, మేజర్ న్యూస్ (మే 12): పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం పోలింగ్ ఉండడంతో ఎన్నికల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశామని ఎన్నికల అధికారి సూరజ్ కుమార్ తెలిపారు. కందుకూరు మండలంలోని 61 పోలింగ్ కేంద్రాలు 25330 మంది పురుష ఓటర్లు,25107 మహిళా ఓటర్లు ఉన్నారని,అన్ని కేంద్రాలకు ఎన్నికల సామాగ్రి, ఈవీఎంలు తరలించామన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ఓట్ల లెక్కింపు చేవెళ్ల మండలం బండారు శ్రీనివాస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉంటుందన్నారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ సరళి జరగనున్నట్లు ఆయన వివరించారు. పోలింగ్ కేంద్రాలలో 144 సెక్షన్ ఉందని ఆయన పేర్కొన్నారు.

## ఓటు వేయడం మనందరి బాధ్యత బోయిని జ్యోతిరవీందర్



శంషాబాద్, మేజర్‌న్యూస్ (మే 12) : ఓటు హక్కును వినియోగిం చు కోవ డం మనందరి బాధ్య తని పెద్ద గోల్కొండ మాజీ ఎం పీటీసీ బోయిని జ్యోతి రవీందర్ ముదిరాజ్ అన్నారు. భరతదేశంలో రాజ్యాంగం మనకు కల్పిన గొప్ప ఆయుధమే ఓటు హక్కు దేశాన్ని స్వయంగా శాసించే హక్కును రాజ్యాంగ నిర్మాతలైన అంబేత్కర్ రాజేంద్రప్రసాద్ లాంటి మేధావులు తమ పాలకులను తమ ప్రతినిధులుగా చట్టసబలోకి పంపించే గొప్ప నిర్ణయాదికారాన్ని మనకు కల్పించారు. అలాంటి ఓటును ప్రతీఒక్కరు తప్పకుండా విధిగా ఉపయోగించుకుని మీకు నచ్చిన ఒక మంచి నాయకున్ని ఎనుకునే అవకాశాన్ని ప్రతీఒక్కరు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా అనారు. శంషాబాద్-పెద్దగోల్కొండ ప్రజలందరు మేధావులు విధ్యావంతులు రాజకీయ నాయకులు ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటు వున్న విలువను ప్రజలకు వివరించి చైతన్య పర్చాలని తెలిపిరు. ప్రభుత్వ ఫలాలు సక్రమంగా రావాలన్న ప్రభూత్వాన్ని మనం ప్రశ్నించాలన్న మనం తప్పకుండ మన ఓటు హక్కును భాధ్యతగా వినియోగించుకోవాలి పెదందగోల్కొండ ప్రజలు వందకు వంద శాతం ఓటును వినియోగించుకుని పార్లమెంటులో మీ నాయకున్ని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు.



## భారత రాజ్యాంగం ప్రజలకు అందించిన ఆయుధం ఓటు



శంషాబాద్, మేజర్‌న్యూస్ (మే 12) : భారతదేశ ప్రజలకు రాజ్యాంగం అందించిన గొప్ప ఆయుధం ఓటు హక్కని బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు రాచమల్ల సురేష్ అన్నారు. భారత ప్రజలు తమను తాము పరిపాలించుకునే విధానంలో ఓటు హక్కు ప్రధాన పాత్రను నిర్వర్తిస్తుంది దేశానికి ఓటే కీలక పాత్ర పోశిస్తుంది ఐదేళ్లకు ఒకసారి ప్రజలు తమ నిర్ణయాన్ని ఓటు ద్వార తెలిపి తమ ప్రతినిధిని చట్టసభలోకి పంపిస్తారు. ఇలాంటి గొప్ప ఆయుధాన్ని ప్రజలు ప్రతీఒక్కరు సద్వినియోగ పర్చుకుని భారత పార్లమెంటుకు మంచి నాయకున్ని ఎన్నుకోవాలని అన్నారు. రంగారెడ్డి జిల్లా ప్రజలందరు మీమీ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకుని మంచి నాయకత్వనాన్ని ఎక్కువాలని పిలుపునిచ్చారు. శంషాబాద్-రాజేంద్రనగర్ ప్రజలు ఓటు శాతాన్ని భారీగా పెంచుకన్ని మీమీ అభిమాన నాయకత్వాన్ని భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని రాచమల్ల సురేష్ పిలుపునిచ్చారు.

## స్వార్థచింతన లేని సేవలు సమాజంలో చిరస్థాయిగా నిలిచిపోతాయి : మండల కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డి



మాడ్గుల , మేజర్‌న్యూస్ ( మే 12): స్వార్థ చింతన లేని సేవలు సమాజంలో చిరస్థాయిగా నిలిచిపోతాయని మాడ్గుల మండల కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డి అన్నారు. కులసంఘాల నేతగా, ప్రజాప్రతినిధిగా నిస్వార్థ సేవలందించి అనతికాలంలోనే ఉపసర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షులుగా ఎన్నికైన మిద్దె రాములు అభినంధనీయులని ఆయన కొనియాడారు. మాడ్గుల గ్రామపంచాయతి తాజా మాజీ ఉపసర్పంచ్, ఉపసర్పంచ్‌ల ఫోరమ్ మాజీ మండల అధ్యక్షులు అన్నెపాక (మిద్దె) రాములు జన్మదిన వేడుకలను ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్‌నేత సూధిని కొండల్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై పార్టీ శ్రేణులు, మిత్రులతో కలిసి మిద్దె రాములును పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన కేక్ కట్‌చేయించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌నేత సూధిని కొండల్‌రెడ్డి మాట్లాడుతూ పట్టుదల, స్వశక్తితో అంచెలంచెలుగా ఎదుగుతున్న మిద్దె రాములు బావి రాజకీయాల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని యువత సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుకు సాగాలని కొండల్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పల్లె జంగయ్యగౌడ్, మసున విష్ణునేత, బొజ్జ సాయిరెడ్డి, ఈరమల్ల తిరుపతయ్య, జడల యాదయ్య, నూనె పర్వతాలు, సిద్ధమోని యాదయ్య, కంచర్ల వెంకటగిరి, పులికంటి దశరథ, బావండ్లపల్లి నర్సంహ్మ, కోనాపురం రాజు, పులికంటి శేఖర్, రేపని పరమేష్, కుమార్, పల్లె ఇదమయ్య, పులికంటి మెసయ్య తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి లోక్ సభ ఎన్నికకు సర్వం సిద్ధం

▶▶ ఉదయం 7 నుంచి సాయంత్రం 6 వరకు ▶▶ ఎన్నికల సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు తరలిన సిబ్బంది ▶▶ నియోజక వర్గంలో 37,80,428 లక్షల ఓటర్లు ▶▶ 3,228 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ▶▶ 19,448 మంది సిబ్బంది నియామకం ▶▶ 4,032 కంట్రోల్ యూనిట్ల ఏర్పాటు







మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 12)ః తెలంగాణలో లోక్ సభ నాల్గవ విడత ఎన్నికలకు సంభందించిన పోలింగ్ ప్రక్రియ ఈ నెల 13న, సోమవారం ప్రారంభం కానుంది. ఈ పోలింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 6 గంటల వరకు కొనసాగనుంది. పోలింగ్ నిర్వహణకు సంభందించి మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం లో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఎల్.బి.నగర్, కంటోన్మెంట్, ఉప్పల్, మల్కాజిగిరి, మేడ్చల్ , కుత్బుల్లాపూర్ , కూకట్ పల్లి అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి.

ఎన్నికల సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు తరలిన సిబ్బంది:

మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల లో ఏడు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు ఏర్పాటు చేశారు. ఇవి కీసర లోని భోగారం హోలీ మేరీ కాలేజీ, కుత్బుల్లాపూర్ కు లయోలా కాలేజీలో, మల్కాజ్ గిరికి భవన్స్ కాలేజీ, కూకట్ పల్లి కి జే.ఎన్.టి.యు లో, ఉప్పల్ కు రామాంతపూర్ పాలిటెక్నిక్ లో , ఎల్.బి.నగర్ ది సరూర్ నగర్ స్టేడియం లో, కంటోన్మెంట్ కు ది వెస్లీ కాలేజీలో ఏర్పాటు చేశారు. దీనితో, ఎన్నికల సిబ్బంది ఆదివారం ఆయా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి ఎన్నికల సామాగ్రి ( బ్యాలెట్ యూనిట్లు, వి.వి.పాడ్ లు, కంట్రోల్ యూనిట్లు,) తీసుకుని బస్సుల్లో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు బయలు దేరారు.

మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం లో 37,80,428 మంది ఓటర్లు:

మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో మొత్తం 37,80,428 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో, పురుషులు 19,45,624 మంది, లు 18,33,430 మంది, ట్రాన్స్ జెండర్స్ 542 మంది,857 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారు.

3,228 పోలింగ్ కేంద్రాలు:

మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం లో 37,79,596 మంది ఓటర్లకు గాను 3,228 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో, మేడ్చల్ నియోజక వర్గంలో 591 కేంద్రాలు, మల్కాజిగిరి లో 418, కుత్బుల్లాపూర్ లో 592, కూకట్ పల్లి లో 417, ఉప్పల్ లో 407, కంటోన్మెంట్ లో 232, ఎల్.బి.నగర్ లో 571లున్నాయి.

19,448 మంది ఎన్నికల సిబ్బంది:

మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం లోని 3,228 పోలింగ్ కేంద్రాలలో 19,448 మంది సిబ్బంది ఎన్నికల విధులు నిర్వహించ నున్నారు. వీరికి పోలీసు సిబ్బంది అదనం. పోలీస్ సిబ్బందిని కూడా కలుపు కుంటే నియోజక వర్గంలో విధులు నిర్వహించే ఎన్నికల సిబ్బంది 20 వేలకు పైగానే ఉంటుంది. ఎన్నికల సిబ్బందిలో పీ.వో లు, ఏ.పి.వో లు, ఓ.పి.వో లు , సెక్టరియల్ ఆఫీసర్స్, మైక్రో ఆబ్జర్వర్స్ తదితరులున్నారు.

నియోజక వర్గంలో 3,228 పోలింగ్ కేంద్రాలకు 16,613 యూనిట్లు:

మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం లో ఏర్పాటు చేసిన 3,228 పోలింగ్ కేంద్రాలకు మొత్తం 16,613 పోలింగ్ యూనిట్లను ఏర్పాటు చేశారు. ఇందులో, వి.వి.పాట్స్ 4,515, కంట్రోల్ యూనిట్లు 4,032 బ్యాలెట్ యూనిట్లు 8,066 ఏర్పాటు చేశారు.

వెబ్ కాస్టింగ్:

నియోజక వర్గంలో ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ప్రక్రియను వెబ్ కాస్టింగ్ నిర్వహించనున్నారు. ఇందుకు గాను పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు చేశారు.

కలెక్టరేట్ లో కంట్రోల్ యూనిట్:

ఎన్నికల నేపథ్యంలో, మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ యూనిట్ ను ఏర్పాటు చేశారు. నియోజక వర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాలను ఈ కంట్రోల్ యూనిట్ తో అనుసంధానం చేశారు. దీనితో, బూత్ లలో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను ఇక్కడి నుంచి అధికారులు పరిశీలిస్తారు.

## తాండూరు సెగ్మెంట్‌లో ఎన్నికల విధులకు నలపై మంది అధికారులు డుమ్మా

**- డుమ్మా కొట్టిన వారిపై ప్రభుత్వం సీరియస్ - సస్పెండ్ లేకా చర్యలు తీసుకునే అవకాశం**



తాండూరు మేజర్ న్యూస్ (మే 12)ః

పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి నేడు జరగబోయే పోలింగ్ విధులకు తాండూర్ సెగ్మెంట్ లో దాదాపుగా నలపై మంది అధికారులు ఎన్నికల విధుకలకు డుమ్మా కొట్టారు. తాండూరు నియోజకవర్గానికి సంబంధించి 1,400 అధికారులను వివిధ స్థాయిలలో నియ మించారు. తీరా ఆదివారం నాడు వారివారికి డ్యూటీ లు వేయగా నాలపై మంది గైరాజర్ అయ్యారు. ఈ విషయాన్ని ఎన్నికల సహాయ అధికారి తాండూరు ఆర్డీఓ శ్రీనివాస్ రావు గుర్తించి వెనువెంటనే జిల్లా కలెక్టర్ కు నివేదిక పంపారు. ఎన్నికల విధులకు డుమ్మా కొట్టడం తీవ్రమైన చర్య అని ఆర్డీఓ శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన వివరా లను కలెక్టర్ కు ఆందజేసినట్లు డుమ్మా కొట్టిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉన్నదని ఆర్డీఓ వెల్లడించారు.

## సబ్బండ వర్గాలకు ఆదర్శప్రాయుడు అంబేద్కర్



కొడంగల్, మేజర్ న్యూస్ (మే 12): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ కొందరి వాడు కాదని, సబ్బండ వర్గాలకు ఆదర్శప్రాయుడని అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేశ్‌బాబు, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు సూర్యనాయక్, న్యాయవాదులు బి.వెంకటయ్య, బస్వరాజ్, టేకుల్‌కోడ్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు రాజు, శ్రీరామ్ తదితరులు అన్నారు. ఆదివారం కొడంగల్ మండలంలోని టేకుల్‌కోడ్ గ్రామంలో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎస్సీ కమ్యూనిటి హాల్ దగ్గరి నుంచి అంబేద్కర్ యువజన సంఘాలు, గ్రామ పెద్దలు, మహిళలు, డప్పు కళాకారులతో ర్యాలీ నిర్వహించి దిమ్మెపై ఏర్పాటు చేశారు. కులమతాలకతీతంగా త్వరలోనే అంబేద్కర్ విగ్రహన్ని ఆవిష్కరించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భీమ్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, మల్‌రెడ్డి, రాములు, ఎంపీటీసీ పాండప్ప, గుండప్ప, హన్మంతు, నాందేవ్ లక్ష్మణ్‌నాయక్, అన్నారం సాయిలు, నాగారం వెంకట్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## చిట్లపల్లి మాజీ సర్పంచ్ మృతికి సంతాపం తెలిపిన కాంగ్రెస్ నేతలు



కొడంగల్, మేజర్ న్యూస్ (మే 12): కొడంగల్ మండలంలోని చిట్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఆశప్ప అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న టీపీసీసీ ప్రతినిధి ఎండీ.యూసుఫ్ తదితరులు సంతాపం తెలిపారు. ఆదివారం చిట్లపల్లి గ్రామానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులు అర్పించారు.

## ఓటు వేయండి...వేలిపై సిరా చుక్కను చూపండి

**- ఉచిత వైద్యం పొందండి -మైత్రి హాస్పిటల్ చైర్మెన్ డాక్టర్ కె.శ్రవణ్ కుమార్**



వికారాబాద్ ,మేజర్ న్యూస్ (మే12)ః మన దేశ భవిష్యత్తును మనమే నిర్మాణం చేసు కునే అవకాశం ఓటు హక్కు ద్వారా మనకు ఉంటుందని వికారాబాద్ మైత్రి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కె.శ్రవణ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సార్వత్రిక ఎన్నికలలో అందరు తమ ఓటు హక్కును వినియో గించు కోవాలనే సంకల్పంతో తమ ఆసుపత్రిలో పోలింగ్ రోజు అయిన సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. ఓటర్లు తమ పోలింగ్ బూత్ లో ఓటు వేసి, వేలి పై పెట్టిన సిరా చుక్కను చూపించి వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎంఆర్పి పెట్రోల్ పంప్ ఎదురుగా ఉన్న తమ ఆసుపత్రిలో ఉచిత కన్సల్టేషన్ తో వైద్యం చేయించు కోవచ్చునని, డాక్టర్ సలహా మేరకు రక్త పరీక్షలు (సిబిపి,ఆర్ బి ఎస్) కూడా ఉచితం గా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటు ఉన్న అందరు ఓటు వేసి ప్రజాస్వా మ్యాన్ని పరిరక్షించాలని కోరారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును మన యొక్క బాధ్యత గా పరిగణించాలని పేర్కొన్నారు. 13వ తేదీన ఎలాంటి పరిస్థితులలో ఓటు వృధా కాకుండా చూసుకునే భాద్యత ప్రతి పౌరుని పై ఉందన్నారు. నేడు విహార యాత్రలకు, దూర ప్రాంతంలో దైవ దర్శనాలకు, వినోద కార్యకలాపాలకు వెళ్లకుండా మన ఇంట్లో పండుగల భావించి ఇంటి వద్దనే ఉండి, ఓటు హక్కును వినియో గించుకోవాలని ఆయన ప్రజలను కోరారు. అదేవిధంగా అవసరమైన వారు తాము ఇస్తున్న ఉచిత వైద్య సౌకర్యాన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఇన్ఫెక్షియస్ డిసీసెస్ సొసైటీ అఫ్ అమెరికా (ఐడిఎస్ఎ) ఫెలోగా ఎన్నికైన అపోలో హాస్పిటల్స్ డాక్టర్ సునీతా రెడ్డి



హైదరాబాద్,(మేజర్‌న్యూస్ ప్రతినిధి): అపోలో హాస్పిటల్స్, డాక్టర్ సునీత నర్రెడ్డి (ఐడి ఎస్ఎ) ఫెలోగా ఎన్నికై నట్లు ఇన్ఫెక్షియస్ డిసీజెస్ సొసైటీ ఆఫ్ అమెరికా ప్రకటించింది. ఈ గౌరవ ప్రదమైన గుర్తింపు అంటు వ్యాధుల రంగంలో డాక్టర్ నర్రెడ్డి విశేషమైన కృషికి, అంకిత భావానికి నిదర్శనం అని తెలిపారు. ఐడిఎస్ఎ)లో ఫెలోషిప్ అనేది అంటు వ్యాధులను ఎదుర్కోవడంలో అత్యుత్తమ వృ ఎత్తిపరమైన నైపుణ్యాన్ని ప్రదర్శించి న వ్యక్తులకు ప్రతిష్టాత్మకమైన గౌరవం. డాక్టర్ నర్రెడ్డి నైపుణ్యం, అంటు వ్యాధులపై అవగాహన, నివారణ,చికిత్సను అభివృఎద్ధి చేయడంలో నిబద్ధత తదితర అంశాలు ఆమెకు ఈ ఫెలో షిప్‌ను అందుకోవడంలో దోహదపడ్డాయి.డాక్టర్ సునీత నర్రెడ్డి అంకితభావం, నాయకత్వం , నైపుణ్యం, రోగుల సంరక్షణ ఈ సంస్థకు ఎంతో దోహదప డతాయని,ఐడిఎస్ఎ అధ్యక్షుడు స్టీవెన్ కె స్మిత్ అన్నారు. ఐడీఎస్ఏ ఫెలో షిప్ దక్కినందుకు ఎంతో గౌరవంగా భావిస్తున్నానని డాక్టర్ నర్రెడ్డి తెలిపారు. ఈ గుర్తింపు అంటు వ్యాధులను ఎదుర్కోవడానికి ,ఆరోగ్య సంరక్షణ పట్ల తన నిబద్ధతకు నిదర్శనమన్నారు.త ద్వారా ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు పొందినందుకు డాక్టర్ సునీత నర్రెడ్డిని అభినందిస్తున్నామని అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతా రెడ్డి అన్నారుఅంటు వ్యాధుల రంగంలో అభివృఎద్ధి చేయడంలో ఆమె అలుపెరగని అంకితభావం,ఆరోగ్య సంరక్షణలో నిబద్ధత అపోలో హాస్పిటల్స్కు గర్వకారణం అని అన్నారు.

## అష్టలక్ష్మి దేవాలయంలో నేడు శ్రీ కృష్ణ రాయభారము నాటక ప్రదర్శన

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేట వాసవి కాలనీలోని అష్టలక్ష్మి దేవాలయంలో సోమవారం సాయంత్రం శ్రీ కృష్ణరాయభారము నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర రంగ స్థల అభివృద్ధి సంస్థ వారి సహకారంతో శ్రీ భాస్కర కళా సామ్రాజ్యం వారు సమర్పణలో ఈ నాటక ప్రదర్శన జరుగుతుందని కాలనీల వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని నాటకాన్ని వీక్షించి కళాకారులను ప్రోత్సహించాలని వారు కోరారు.


# ఓటు మన హక్కు - మన బాధ్యత హక్కుల్ని కాపాడేది ఓటు

- స్వచ్ఛందంగా ఓటు వేద్దాం - సరైన నాయకుడిని ఎన్నుకుందాం
- స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కె. సంజయ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃదేశ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తద్వారా మంచి నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును ఎలాంటి వ త్తిళ్లకు లొంగకుండా వినియోగించుకోవడం ద్వారా ధన స్వామ్యాన్ని బద్దలు కొట్టి, ప్రజా స్వామ్యాన్ని నిలబెట్టాలని సంజయ్‌కుమార్ అభ్యర్థించారు. ఓటు మన గళాన్ని వినిపించాలని, ఓటు మన హక్కుల్ని కాపాడాలని, ఓటు దేశమంతా ప్రతిధ్వనించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేవిధంగా, దేశ ప్రతిష్టను పెంచే విధంగా, దేశ అభివృద్ధికి బాటలు వేసే విధంగా చట్ట సభలలో తన వాణిని వినిపించే మంచి నాయకుడిని మన విలువైన ఓటు ద్వారా ఎన్నుకోవాలన్నారు. మనం పండించిన పంటలో నాణ్యతను చూస్తాం, కొనుగోలు చేసే వస్తువులలో నాణ్యతను చూస్తాం అదే విధంగా దేశ భవిష్యత్తు కోసం జరిగే ఎన్నికల్లో కూడా మంచి నాయకున్ని చూసుకోవాలన్నారు. కొన్ని దేశాలలో ఓటు హక్కు వినియోగించుకోకుండా నిర్లక్ష్యం చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాయని బెల్జియంలో నాలుగు సార్లు ఓటేయకపోతె పదేళ్ల వరకుఓటు హక్కు ఉండదని, రెండో సారి వేయకుంటె జరిమానాతో పాటు ప్రభుత్వ ఉద్యోగ అవకాశం కల్పించకుండా చర్యలు తీసుకుం టారని, ఆస్ట్రేలియాలో కూడా జరిమా నావిధిస్తారని, గ్రీస్‌లో ఓటు వేయని వారికి డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్టు ఇవ్వరని, బలమైన కారణాలు చూపితే తప్ప వాటిని పునరుద్దరించరని, ఇతర సౌకర్యాలపైనా ఆంక్షలు విధిస్తారని ఈ సందర్భంగా సంజయ్ గుర్తు చేశారు. విదేశాలు సైతం అంత పవిత్రంగా చూసే ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా ఓటింగ్ శాతాన్ని పెంచి రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. సమాజం పట్ల బాధ్యత కల్గిన వారికి, ప్రజా సమస్యల పట్ల దృష్టి గలిగిన వారికి, డబ్బు మద్యం పంచని వారికి, ముఖ్యంగా రాజ్యాంగాన్ని చట్టాన్ని గౌరవించు వారికి ఓటు వేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## 'ఓటువేసి ప్రజాస్వామ్యాన్ని, దేశాన్ని గెలిపించండి'



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః రెండునెలలుగా మండుటెండలో జోరుగా సాగిన ఎన్నికల ప్రచారం ముగిసింది. సునామిలా ఎగిసిన స్వపక్ష,విపక్షాల వ్యూహాలు, దుషణభాషణలు,విద్వేషప్రసంగాలు, ఊరించే తాయిలాలు..ఎగిరిన జెండాలు...సైన్యంలా పోగైన ఇరుపక్షాలు...ద్విముఖ..త్రిముఖ పోటీలు..కలసి కొందరు, ఒక్కరేగా మరికొందరు..పత్రికలు, ఛానల్స్‌లో అదరగొట్టే మాయాజాలం..మ్యానిఫెస్టోల సంకల్పాలు...గెలవాలనే పోరాటం..ఓడిపోతామనే భయం..కదలిన స్నేహస్తాలు..కుదరని పొత్తులు...ఎత్తులు..అన్ని ఒకరోజు ముందు గప్‌చుప్...ఓట్ల వేళ..జనం ఓటు వేసేందుకు ఓటున్న చోటుకు బస్సు,రైలు, విమాన ప్రయాణాలు..గుంపులు..గుంపులు..కిక్కిరిసి ప్రయాణాలు.. ఉక్కపోతలో గెలిపించేందుకు ఆరాటాలు..పట్టుబడిన కోట్లడబ్బులు.. మందు..ఎన్నికల అధికారులకు ఫిర్యాదుల వెల్లువ..ఏదిఏమైనా ఓటు మన ప్రజాస్వామ్యానికి ఊపరి.ఓటు వేయాలి ఓటరు..గెలిపించాలి ప్రజాస్వామ్యాన్ని ,దేశాన్ని గెలిపించాలి...సమత, మమత, సోదరభావం,భిన్నత్వంలో ఏకత్వం వర్ధిల్లాలి.ప్రజలారా తరలండి..ఓటే వేసేందుకు..!!

## 17న ఉప్పల్ భగయత్‌లోని విశ్వ కర్మ ఆత్మ గౌరవ భవన నిర్మాణ ప్రాంగణంలో బ్రహ్మంగారి ఆరాధనోత్సవాలు

## ఆరాధన కమిటి చైర్మన్‌గా కౌలె జగన్నాథం ఏకగ్రీవ ఎన్నిక



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃశ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధనోత్సవాలను ఈనెల 17వ తేదీన ఉదయం 9 గంటలకు తెలంగాణలోని విశ్వకర్మ – విశ్వబ్రాహ్మణ సంఘాల సంపూర్ణ సహకారంతో ఉప్పల్ భగాయత్‌లోని విశ్వకర్మ ఆత్మగౌరవ భవన నిర్మాణ ప్రాంగణంలో నిర్వహించాలని విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు నిర్ణయించారు.ఈ మేరకు ఆదివారం బిసి సాదికారక భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆరాదన కమిటిని ఎన్నుకున్నారు. కమిటి చైర్మన్‌గా కౌలె జగన్నాదం, గౌరవ అధ్యక్షులుగా తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభా స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, తల్లోజు ఆచారి, కుందారం గణేష్‌చారి, వైస్ చైర్మన్‌గా నాంపల్లి సోమాచారి, ప్రధాన కార్యదర్శిగా సుంకోజు లింగాచారి, సంయుక్త కార్యర్శిగా మునిగంటి బ్రహ్మాచారి, వర్కింగ్ ప్రసిడెంట్‌గా రుద్రోజు శివలింగం, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కనపర్తి లక్ష్మణ్, పడాల బ్రహ్మం, బాల బ్రహ్మాచారి, కోశాధికారిగా ఆవంచ మురళి, సలహాదారులుగా బొజ్జా లక్ష్మణాచారి, రాయబండి పాండురంగాచారి, బొడ్డుపల్లి మాధవాచారి, తల్లోజు చెన్నయాచారి, అక్కెనపల్లి శ్రీనివాసాచారి, మదుపోజు లక్ష్మీనారాయణ, బంగారు మల్లేష్, ముత్తోజు మధు, జలంధరాచారి, సాంస్కృతిక కార్యదర్శిగా బసవోజు విద్యానందాచారి, యూత్ వింగ్ చైర్మన్‌గా కమ్మరి మహేష్, వైస్ చైర్మన్‌గా శ్రీపాద నరేష్, ప్రధాన కార్యదర్శిగా కౌలె అభిషేక్, మహిళా వింగ్ చైర్మన్‌గా బి. మంజుల, వైస్ చైర్మన్‌గా వడ్ల అరుణ, కోశాధికారిగా జ్యోతి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పట్నాల సావిత్రి, వైస్ ప్రసిడెంట్‌గా ఇంద్రాల అశ్విని, సంయుక్త కార్యదర్శిగా ఇందిర, ప్రధాన కార్యదర్శిగా కరుణశ్రీ, కార్యదర్శిగా అల్వాల సువర్ణ, కార్యనిర్వాహక సభ్యులుగా లక్ష్మణాచారి అక్కనెపల్లి, వలబోజు విష్ణువర్ధన్, బసవోజు మేఘశ్యామ్ చారి, భాస్కరాచారిలు ఎన్నికయ్యారని విశ్వకర్మ ప్రతినిధులు తెలిపారు.

## పాటల విభావరి



త్యాగరాయగానసభలో శ్యామగాయత్రి మ్యూజిక్ అకాడమీ సాంస్కృతిక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ చైర్మెన్ గుదిబండి వెంకటరెడ్డి.ఈ సందర్భంగా గాయనీ గాయకులు నిర్వహించిన సినీగీతాల విభావరి మధురంగా సాగింది. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# ఘనంగా బైండ్ల రాజు పుట్టినరోజు వేడుకలు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి అభిమాని బైండ్ల రాజు పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు కొలన్ శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. కే. ఎస్.ఆర్, రాజుని శాలువా తో సత్కరించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరువుకోవాలని, ఆ భగవంతుడి ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఆయురారోగ్యా లతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. స్థానికంగా ఇలాంటి సమస్యలు ఎదురైనా తన దృఎష్టికి తీసుకురావాలని, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృఎషి చేస్తూ ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరి సత్య (నాని) , ప్రేమ్ కుమార్, మహేష్, శ్యామ్ లు పాల్గొన్నారు.





'హరిప్రియ' చిన్నారులకు బహుమతులుఃతాళ్ళపాక అన్నమయ్య సంగీత నృత్యనీరాజనం కార్యక్రమంలో శార్వాణి నాట్యకళాశాల చిన్నారులు ప్రదర్శన ఇచ్చి బహుమతులను గెలుచుకున్నారు.శ్రీ లంబోదర క ల్చరల్ అకాడమీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. నృత్యగురువు తుమ్మలపల్లి హరిప్రియ ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేసారు.
–ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్

# ఓటు మన రాతను మార్చేస్తుంది

**- ఏ స్వార్థం లేని నిస్వార్ధమైన రాజకీయ నాయకునికి నా ఓటు : బొక్క పావని రెడ్డి, గిర్మాపూర్**
**- యువర్ ఓట్ ఈస్ యువర్ ఫ్యూచర్ : ఎన్. వర్షిత్ రెడ్డి, సాఫ్ట్ వేర్ ఇంజనీర్, మేడ్చల్ - ఓటు ఒక వజ్రాయుధం : జగ్గన్నగారి యజ్ఞిక, మేడ్చల్**

మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 12):మనం వేసే ఓటు మన రాతను మార్చేస్తుంది. ఓటు మన భావితరాల వారికి ఉజ్వల భవిష్యత్తునిస్తుంది.నవ సమాజాన్ని నిర్మించేందుకు దోహదపడుతుంది. ఇలా మనం ఐదేళ్లకోసారి వేసే ఓటు ఎన్నో ప్రకంపనలకు శ్రీకారం చుడుతుంది. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు అనే ప్రజాయుధాన్ని సంధించాలని మండలంలోని వివిధ రంగాల్లో రాణిస్తున్న పలువురు యువ ఓటర్లు కోరుతున్నారు. సోమవారం జరిగే పోలింగ్లో నిస్వార్ధ రాజకీయాలకు నాంది పలకడానికి ఓటు అనే ఆయుధాన్ని సంధించాలని తెలిపారు. అది కేవలం యువత వల్లనే సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హాలీడేగా భావించకుండా ఓటేసి ఇతరులకు స్ఫూర్తిగా నిలిచి ప్రతి ఒక్కరితో ఓటు వేయించాలంటున్నారు. ఓటు హక్కు వినియోగంపై ఓ పక్క ప్రభుత్వ యంత్రాంగం, మరో పక్క అధికారులు అవగాహన కల్పిస్తున్నా గతంలో జరిగిన పోలింగ్ శాతం పరిశీలిస్తే ఓటర్లు రాక పోలింగ్ శాతం తగ్గిపోతోందని, ఈసారి ఓటును సద్వినియోగం చేసుకోవాలంటున్నారు. సోమవారం జరిగే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మేడ్చల్ మండలంలోని వివిధ రంగాల్లో రాణిస్తున్న నూతన ఓటర్లు పలువురిని సూర్య దినపత్రిక పలకరించగా తమ అభిప్రాయాలు వెల్లడించారు.

**ఏ స్వార్థం లేని నిస్వార్ధమైన రాజకీయ నాయకునికి నా ఓటు : బొక్క పావని రెడ్డి, గిర్మాపూర్**



తొలిసారి ఓటు వేయబోతున్న గిర్మాపూర్ గ్రామానికి చెందిన బొక్క పావని రెడ్డి మాట్లాడుతూ నేను తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోబోతున్నందుకు చాలా సంతోషంగా ఉంది. ఎప్పుడెప్పుడా అంటూ ఎదురుచూశాను. మంచి సమాజానికి ఉపయోగపడే నాయకునికే నీ ఓటును వినియోగించు అని చాలా మంది చెబుతున్నారు. అందుకే నా మొట్టమొదటి ఓటును ఏ స్వార్థం లేని నిస్వార్థమైన రాజకీయ నాయకునికే నా ఓటు ఉపయోగించుకుంటాను.

## యువర్ ఓట్ ఈస్ యువర్ ఫ్యూచర్

**ఎన్. వర్షిత్ రెడ్డి, సాఫ్ట్ వేర్ ఇంజనీర్, మేడ్చల్**



రాజ్యాంగం కల్పించిన అవకాశం ఓటు హక్కు అని మేడ్చల్ కు చెందిన ఎన్.వర్షిత్ రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్యంలో 18 ఏళ్లు నిండిన వారికి ఓటు హక్కు కల్పించింది మన రాజ్యాంగం. మెరుగైన సమాజం కోసం నా ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని ప్రజాసేవకు అంకితమయ్యే నాయకునికే నా ఓటు వేస్తాను. మనం వేసే ఓటు మన తలరాతను మార్చేస్తుంది. ఓటు మన భావితరాల వారికి ఉజ్వల భవిష్యత్తునిస్తుంది. యువర్ ఓట్ ఈస్ యువర్ ఫ్యూచర్.

## ఓటు ఒక వజ్రాయుధం

**జగ్గన్నగారి యజ్ఞిక, మేడ్చల్**



ప్రస్తుత ఎన్నికల సమయంలో నూతన ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడికి, ప్రతి పౌరురాలికి ఓటు హక్కు ఎంతో కీలకం. ప్రపంచ స్థితిగతులను మార్చే శక్తి ఒక్క ఓటుకు మాత్రమే ఉంది. కానీ చాలామంది ఓటును కేవలం ఎన్నికల ప్రక్రియగా, రాజకీయ తంతుగా భావిస్తున్నారు. రాష్ట్రం అభివృద్ధి చెంది మనం బాగుపడాలి అనే తాపత్రయం ఉండటమే కాదు. అందుకు పని చేసే సరైన నాయకునికి ఓటు వేయాలి. ప్రస్తుత ప్రజాస్వామ్య వ్యవస్థలో పరిస్థితి, స్వార్థ రాజకీయాల కోసం కోట్ల రూపాయల డబ్బు ఉంటే చాలు ఎన్నికలలో టికెట్ ఇచ్చి ప్రోత్సహిస్తుంది. నోటును ప్రజలకు పంచి బలహీనపరిచి, గెలువును పటిష్టం చేసుకుంటున్న నాయకులకు కాకుండా అభివృద్ధికి పట్టంకటే నాయకునికి నా మొదటి ఓటు వేస్తాను.

## ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సాగేలా సర్వం సిద్ధం

**భారీ బందోబస్తు ఏర్పాటు : సీపీ తరుణ్ జోషి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(మే,12):నేడు జరుగనున్న మల్కాజిగిరి లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకుని క్షేత్రస్థాయిలో భద్రత ఏర్పాట్లను మరియు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించడానికి రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐపీఎస్ మేడ్చల్ అసెంబ్లీ పరిధి, ఘోగారం లోని హోలీమేరీ కళాశాలల లోని ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడి స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ కేంద్రాలకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ నిర్వహణ మరియు భద్రత ఏర్పాట్లు, స్ట్రాంగ్ రూము నుండి కౌంటింగ్ కేంద్రానికి చేరుకునే మార్గంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, అక్కడ ఏర్పాటు చేయాల్సిన గార్డు వ్యవస్థ గురించి సూచనలు ఇచ్చారు. కౌంటింగ్ ఏజెంట్లు మరియు కౌంటింగ్ అధికారులు కలవకుండా పటిష్టమైన బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. మెటల్ బారికేడ్ వ్యవస్థ యొక్క ప్రయోజనాలు వివరించి, వాటిని ఏర్పాటు చేసేలా ప్రత్యేక సూచనలు ఇచ్చారు. అవసరాన్ని బట్టి పలు వరుసలలో కౌంటింగ్ టేబుల్లు మరియు రిసెప్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.కమిషనర్ వెంట మల్కాజి గిరి డీసీపీ పద్మ ఐపీఎస్, ఏసీపీ మహేష్,సిఐ వెంకటయ్య మరియు ఇతర అధికారులు ఉన్నారు.




ఆదివారం మేడ్చల్ అసెంబ్లీ లోని హోలీ మేరీ కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ లో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ లలో పోలైన పోస్టల్ బ్యాలెట్ సీల్ బాక్సులను పోలీస్ బందోబస్తు నడుమ హోలీ మేరీ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్ లో వివిధ పార్టీల నాయకుల ఏజెంట్ ల సమక్షంలో సీల్ చేసి భద్రపరచడం జరిగిందని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కలెక్టర్గౌతమ్ తెలిపారు.మేడ్చల్ జిల్లాప్రతినిధి,మేజర్ న్యూస్(మే,12):

# ఓటేద్దాం రండి

**- ఆలోచనతో ఓటేద్దాం - ఓటు వినియోగమే చైతన్యం**
**- పిల్లల భవిష్యత్తుకు మార్గం వేద్దాం**
**- ఓటు ప్రజాస్వామ్యానికి పునాదిరాయి**

**ఓటు... ప్రజాస్వామ్యానికి పునాదిరాయి. రెండక్షరాల ఓటు అనే దేశ పౌరుల చేతిలో ఉన్న వజ్రాయుధం. మన భవిష్యత్తును మనమే శాసించే ఆయుధం ఓటు. కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష అనే భేదం లేకుండా.. దేశంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఉపయోగించుకోవాల్సిన ఆయుధం ఓటు. ఎన్నికలు ఏవైనా అవి... స్థానిక ఎన్నికలయినా.. సార్వత్రిక ఎన్నికలయినా.. ఐదేళ్లకోసారి మనం వేసే ఓటు మన తలరాతను... భవిష్యత్తును నిర్ణయిస్తుంది.**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 12) :

ఓటు.. ప్రజాస్వామ్యానికి పునాదిరాయి. రెండక్షరాల ఓటు అనే దేశ పౌరుల చేతిలో ఉన్న వజ్రాయుధం. మన భవిష్యత్తును మనమే శాసించే ఆయుధం ఓటు. కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష అనే భేదం లేకుండా... దేశంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఉపయోగించుకోవాల్సిన ఆయుధం ఓటు. ఎన్నికలు ఏవైనా అవి... స్థానిక ఎన్నికలయినా.. సార్వత్రిక ఎన్నికలయినా.. ఐదేళ్లకోసారి మన వేసే ఓటు మన తలరాతను... భవిష్యత్తును నిర్ణయిస్తుంది. సర్పంచు మొదలు.. ఎమ్మెల్యే దాకా ఎన్నుకునే విజ్ఞత ఓటరుదే. తెలంగాణలో కీలకమైన పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న వేళ.. అభ్యర్థులను, వారి గుణగణాలను పార్టీలను వాటి తత్వాలను ఆలోచించి ఓటు వేయాల్సిన సమయమిది.




**★గుడ్ ఓట్... గుడ్ లక్ ! :★**

ఓటు అనే రెండక్షరాల పదం దేశ చరిత్రను మార్చేస్తుంది. అలా జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. ప్రజాస్వామ్యానికి పునాదిరాయిగా ఉన్న ఓటనే ఆయుధం రాజ్యాంగం ఆర్టికల్ 326 ద్వారా కల్పించబడింది. ఈ ఓటు వినియోగంలోనే పౌరులు ఆలోచనతో... ఓటు వేసి తమకు మేలు చేసే నాయకులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. మారిన పరిస్థితులు గతం వేరు.. ప్రస్తుతం వేరు.. భవిష్యత్ మరోలా ఉండొచ్చు. దేశంలో, రాష్ట్రంలో ఓటింగ్ విధానం మొదలైన నాటి నుంచి అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. సేమ్ టు సేమ్ పార్టీల్లోనూ వింత, విపరీత ధోరణులు మొదలయ్యాయి. అలాగే నాయకుల్లోనూ చిత్ర, విచిత్ర ఆలోచనలు కలుగుతున్నాయి. నాటి పార్టీల్లో నిబద్ధత, నాటి నాయకులు వాళ్ల ఆలోచనలు నేడు కరవయ్యాయి. లేడికి లేచిందే పరుగన్నట్లు.. ఇప్పుడు రాజకీయాల్లో తిరిగేవారికి కండువా కప్పుకోగానే పదవులపై ఆశపెరుగుతోంది. గుర్తింపుపై ఆశ ఏర్పడుతుంది. సంపాదనపై మక్కువ ఎక్కువవుతోంది.

**★పౌరుల ఆలోచన మారాలి :★**

ఇప్పటి ఓటర్ల ఆలోచనలూ స్వర్గధామాలను చూస్తున్నాయి. ఓటేస్తే తమకేంటి అన్న ఆలోచనలు ఓటర్లను నిద్రపోనివ్వడం లేదు. మీకు తగ్గట్టే మేమంటూ కొందరు నాయకులు కూడా ఇలాగే వ్యవహరిస్తున్నారు. ఇప్పుడు ఎన్నికలంటే.. పవిత్రమైన తంతని.. తమ భవిష్యత్తని.. తమ పిల్లలకు భవిత అని ఆలోచనలు కూడా చేయడం లేదు. గతానికి ఇప్పటికీ చూస్తే అక్షరాస్యత పెరిగింది. అక్షరాస్యత పెరిగిందంటే ఆలోచనలు చేయాలి. సరైన వ్యక్తులను ఎన్నుకుని చదువుకు సార్థకత చేకూర్చాలి. ఇందుకు యువతే నడుంబిగించాలి. ఎన్నికల్లో పోటీ చేస్తున్న వారిలో సరైన వ్యక్తులెవరో ఉన్నతంగా ఆలోచించి నిర్ణయించుకోవాలి. అవసరం మేరకు కుటుంబ సభ్యులను, ఇరుగుపొరుగును చైతన్య పరచాలి.

# అన్ని పోలింగ్ స్టేషన్లకు ఈవిఎంలను తరలించాము

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి






వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మే12) :నేడు జరిగే లోక్ సభ ఎన్నికలకు సంబంధించి అన్ని పోలింగ్ స్టేషనులకు ఈవీఎంలు, సామగ్రి తరలించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మేరీ నాట్ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్ కేంద్రంను ఆయన సందర్శించారు. ఎన్నికల అధికారులు, సిబ్బంది 284 పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు, పోలింగ్ సామాగ్రిని 26 రూట్లకు ఆయా సెక్టోరియల్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లతో తరలించినట్లు తెలిపారు. పోలింగ్ అధికారులు వివి ప్యాట్, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్లను, పోలింగ్ సామాగ్రిని చెక్ చేసుకోవాలని సిబందికి ఆదేశించారు. కంట్రోల్ యూనిట్ ఆన్ చేసి, అభ్యర్థుల లిస్టు కరక్ట్ గా ఉందా లేదా అన్నది చెక్ చేయాలన్నారు. 13వ తేదీ సోమవారం ఉదయం 5.30 గంటలకు మాక్ పోల్ నిర్వహించాలని, మాక్ పోల్ సర్టిఫికెట్ రాయడం, సియులో రిజల్ట్ చెక్ చేయడం, స్లిప్స్ అన్ని బ్లాక్ ఎన్వొలప్ కవర్ లో సీల్ చేయడం, ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభించాలని అన్నారు. నేడు ఉదయం 7 నుండి సాయంత్రం ఆరు గంటల వరకు జరిగే పోలింగ్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఓటర్లు ఏపిక్ కార్డు అందని పక్షంలో 12 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి తీసుకుని పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. మొత్తం పోలైన ఓట్లు ప్రతి రెండు గంటలకు ఒకసారి రిపోర్ట్ ఇవ్వాలని ఎలాంటి సమస్య లు రాకుండా ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ , తహసీల్దార్ లక్ష్మినారాయణ, ఎస్సి వెల్ఫేర్ మల్లేశం, ఈఈ పిఆర్ ఉమేష్ కుమార్, మైనార్టీ వెల్ఫేర్ సుధారాణి, డిఇఓ రేణుకా దేవి, సురేష్ బాబు సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల సందర్బంగా పటిష్టమైన బందోబస్త్

## వికారాబాద్ జిల్లా ఎస్పీ ఎన్.కోటి రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతి నిధి,మేజర్‌న్యూస్ (మే12) :జిల్లాలో పార్ల మెంట్ ఎన్నికలలో ఎలాంటి అలజడులు, అవాం ఛనీయమైన సంఘ టనలు జరగకుండా ప్రశాంతంగా పోలింగ్ జరుగుటకు అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలను తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పి కోటిరెడ్డి తెలిపారు. ఎన్నికల దృశ్య జిల్లాలో 45 కంపెనీల కేంద్ర బలగాలు, 14 కంపెనీల టిఎస్ఎస్పి బలగాలు, 750 మంది కర్ణాటక పోలీస్, జిల్లా శిక్షణ కేంద్రంలో శిక్షణ తీసుకుంటున్న 260 మంది శిక్షణ పోలీస్ అధికారులు, 800 మంది జిల్లా పోలీస్ అధికారులతో బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అత్యవసరమైన సమయం లో స్పందించుటకు 19 స్ట్రైకింగ్ ఫోర్స్ టీంలు, 4 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీంలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సున్నితమైన, అతిసున్నితమైన పోలింగ్ కేంద్రాలలో సీసీటీవీలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల విధులలో పాల్గొనే పోలీస్ అధికారులకు, సిబ్బందికి చేయాల్సిన, చేయకూడని పనులను గురించి వివరించడం జరింగిందని చెప్పారు. ఎవరైనా పోలింగ్ అధికారులకు ఇబ్బందులకు గురిచేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# లోక్‌సభ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి






చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 12) ః లోక్‌సభ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు గాను అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈ మేరకు ఆదివారం చేవెళ్ల మండల పరిధిలోని బీఎస్ఐటీ ఇంజనీరింగ్ కళాశాల అవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టెంట్ కింద ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు, సిబ్బందికి పోలింగ్ కేంద్రాలకు వెళ్లే అధికారులకు ఈవీఎంలు, ఎన్నికల సామాగ్రిని అందించారు. కళాశాలలో ఉన్న ఈవీఎంలను అధికారులు రూట్‌ల వారిగా ఎన్నికల సిబ్బందికి అందించారు. చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్ల, షాబాద్, శంకర్‌పల్లి, మొయినాబాద్, నవాబుపేట్ తదితర మండలాల్లో కలిపి మొత్తం 26రూట్లను ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో మొత్తం 298 పోలింగ్ బూత్‌లకు గాను 2500 మంది ఎన్నికల సిబ్బంది ఎన్నికల వీధుల్లో పాల్గొన్ననున్నారు. దీంతో పాటు 26 మంది సెక్టోరియల్ అధికారులు వీరితో పాటు అదనంగా ఎన్నికల అధికారులను సైతం అందుబాటులో ఉంచారు. చేవెళ్ల నియోజకవర్గంలో మొత్తం 2లక్షల69వేల 960మంది ఓటర్లు ఉన్నారన్నారు. ఇందులో పురుషులు 1లక్ష35వేల429మంది ఓటర్లు, స్త్రీలు 1లక్ష34వేల526మంది ఓటర్లు ఉండగా ఇతరులు 5మంది ఉన్నారని చేవెళ్ల ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి సాయిరాం తెలిపారు. పోలింగ్‌కు కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈవీఎం ఎన్నికల సామాగ్రితో అధికారులు, సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన 52బస్సుల్లో తరలించామన్నారు. పోలింగ్ ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఓటరు తప్పనిసరిగా ప్రభుత్వంచే గుర్తింపు పొందిన ఏదైన గుర్తింపు కార్డు వెంట తీసుకురావాల్సి ఉంటుందన్నారు. ప్రజలు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# చీపునుంతల గ్రామంలో మండల పూజలు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మే 12) : మండల పరిదిలోని చీపునుంతల గ్రామంలో శ్రీ శివ, సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ గణపతి సుబ్రహ్మణ్య స్వామి, శివ నంది, సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి, ద్వజస్థంబాలు, శిఖరాలు, ప్రతిష్ఠించి 41 రోజు పూర్తయిన సందర్భంగా ఆదివారంఆలయ మండపంలో మండల పూజ, యజ్ఞం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎర్ర జనార్దన్ రెడ్డి, వైస్ చైర్మన్ మండ్ల వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి ఎర్ర నరోత్తం రెడ్డి, సంయుక్త కార్యదర్శి బత్తుల బాల కుమార్ గౌడ్, కోశాధికారి ఎర్ర నరసింహారెడ్డి, కార్యవర్గ సభ్యులు నాగేశ్వర్, తిరుపతి రెడ్డి, బచ్చిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, బుచ్చిరెడ్డి, సుధాకర్ రెడ్డి, రామచంద్రయ్య, జంగయ్య, రామచంద్రారెడ్డి, వెంకట్ రెడ్డి, కిషన్ రెడ్డి, వెంకట్ రాజి రెడ్డి, గిరిబాబు, రమేష్ గౌడ్, శేఖర్ గౌడ్, పర్వతాలు యాదవ్, రాజు యాదవ్, అల్వాల్ రెడ్డి, సింహారెడ్డి, జగన్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, సుభాష్ రెడ్డి, శంకర్ జి, చంద్రమౌళి, యాదిలాల్, పెంటయ్య, మహిళలు, గ్రామ ప్రజలు, భక్త బృందం తదితరులు పాల్గోన్నారు.



# పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి : పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి




కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 12)ః నేడు జరగబోయే లోక్ సభ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని పోలింగ్ నిర్వహణ కేంద్రం దగ్గర ఆయన మాట్లాడారు... ప్రశాంతమైన వాతావరణంలో ఓటింగ్ వేయడానికి సకల సౌకర్యాలు సిద్ధం చేశామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్, తదితరులు ఉన్నారు.